క్లుప్తంగా

ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవాని

సంగారెడ్డి టౌన్ : ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవాని అన్నారు. గురువారం పట్టణంలోని జిల్లా కోర్టులో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఒత్తిడి వల్ల మానసికంగా కృంగిపోతారని అన్నారు. ఒత్తిడిని నుంచి దూరం కావడానికి ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యంపై అవగాహన



మాట్లాడుతున్న సీనియర్ జడ్జి సూరికృష్ణ

జహీరాబాద్ టౌన్: మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. సీనియర్ సివిల్ జడ్జి, న్యాయ సేవా సంస్థ చైర్మన్ సూరికృష్ణ, జూనియర్ సివిల్ జడ్జి అనూషలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆరోగ్యంపై ఉన్న అపోహలను తొలగించడానికి ఈ దినోత్సవాన్ని జరుపుకొంటామన్నారు. మానసికంగా దృఢంగా ఉండడానికి ఆరోగ్య విద్యను పోత్సహించాలన్నారు. మానసిక వత్తిడి, ఆందోళన, పరీక్షల భయం, ఓటమి భయం, కుంగుబాటును ఎలా పరిష్కరించాలో వారు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోపాల్, ఉపాధ్యక్షుడు మానెన్న, న్యాయవాదులు శ్రీనివాస ఖన్న, పాండురంగారెడ్డి, కోర్టు సిబ్బంది, లీగల్ సర్వీసెస్ సిబ్బంది పాల్గొన్నారు.

క్రమశిక్షణకు మారుపేరు ఆర్ఎస్ఎస్



కార్యక్రమంలో పాల్గొన్న స్వయం సంఘ్ కార్యకర్తలు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): క్రమశిక్షణకు మారుపేరుగా ఆర్ఎస్ఎస్ నిలుస్తోందని విజేత సూపర్ మార్కెట్ సంస్థల ఎండీ జగన్‌మోహన్ రావు అన్నారు.గురువారం పట్టణంలో ఆర్ఎస్ఎస్ స్థాపించి 99 ఏళ్లు పూర్తయిన సందర్భంగా పతసంచాలన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశభక్తిని పెంపొందించడంలో ఆర్ఎస్ఎస్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. మెదక్ ఎంపీ రఘునందన్‌రావు, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి, నాయకులు రాజేందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, సతీష్‌గౌడ్, బలరాంలు పాల్గొన్నారు.

దీక్షాధారుల భోగ్ బండార్



భోగ్ బండార్ నిర్వహిస్తున్న గిరిజనులు

నారాయణఖేడ్: మండలంలోని చల్లగిద్ద తండాలో భవాని దీక్షాధారులు గురువారం భోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి గిరిజనుల మహరాజ్ విశ్వనాథ్ రామ్‌దేవ్, చోటీ రామ్‌గోపాల్‌నాయక్, మోహన్, విఠల్‌నాయక్‌లు పాల్గొన్నారు. దీక్షాధారులు పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. భోగ్ బండార్‌కు గిరిజనులు భారీగా తరలివచ్చారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను మాజీ ఎమ్మెల్యే ఎం. భూపాల్‌రెడ్డి గురువారం పంపిణీ చేశారు. పట్టణానికి చెందిన వీరన్నకు రూ.18వేలు, వెంకటాపూర్ తండాకు చెందిన అన్సీబాయికి రూ.16వేల చెక్కును అందజేశారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నగేష్‌సేట్,తాలూకా కురుమ సంఘం ఉపాధ్యక్షుడు మల్గొండ, మాజీ ఎంపీటీసీ చాంగిబాయి, బక్షనాయక్, మాజీ ఉప సర్పంచ్ మారుతి, సుధాకర్, సుందా, లక్ష్మణ్ పాల్గొన్నారు.



జహీరాబాద్: కోహీర్ భీంనగర్ కాలనీలో..



మునిపల్లి: తాటిపల్లిలో..



పటాన్‌చెరు టౌన్: చిట్కుల్‌లో..



జహీరాబాద్ టౌన్: పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో..



కల్హేర్: బతుకమ్మ ఆడుతున్న మహిళలు

అంబరాన్నంటిన సంబురం

జిల్లా వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ సంబురాలు గురువారం అంబరాన్నంటాయి. ఆయా గ్రామాల్లోని మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి కూడళ్ల వద్ద ఉంచి ఆటపాటలతో హోరెత్తించారు. యువతుల కోలాట నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం సమీప చెరువుల్లో నిమజ్జనం చేశారు. మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. –సాక్షి నెట్‌వర్క్



నారాయణఖేడ్: బాణాపూర్‌లో..



హత్నూర: హత్నూరలో బతుకమ్మ సంబరాలు



సంగారెడ్డి జోన్.. బతుకమ్మ ఆడుతున్న మహిళలు



సదాశివపేట: సీపీఐ పార్టీ కార్యాలయంలో..



జిన్నారం: జిన్నారంలో..



వట్‌పల్లి: కన్‌సాన్‌పల్లిలో..

పొగాకు రహిత యువతగా తీర్చిదిద్దుదాం

పొగాకు జిల్లా నియంత్రణ విభాగం సూపర్‌వైజర్ విష్ణువర్ధన్ రెడ్డి



అవగాహన కల్పిస్తున్న అధికారి

పటాన్‌చెరు టౌన్: పొగాకు రహిత యువతగా మార్చుదామని జిల్లా పొగాకు నియంత్రణ విభాగం సూపర్‌వైజర్ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలో పొగాకు వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పొగాకు వాడకాలు విపరీతంగా పెరిగాయన్నారు. కేంద్ర ప్రభుత్వం 60 రోజులు టొ–బాకో ఫ్రీ యూత్ క్యాంపెయిన్ 2.0 ప్రారంభించిందన్నారు. గ్రామాలు, విద్యాసంస్థలే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. యువత బీడీ, సిగరెట్, జర్దా, గుట్కా పాన్ మసాలాలు సేవించి చిన్న వయసులోనే వివిధ రకాల క్యాన్సర్, గుండె జబ్బులు, ఊపిరితిత్తులు వ్యాధుల బారిన పడుతున్నారు. బీపీ, షుగర్, క్యాన్సర్ సంబంధించిన ప్రాథమిక పరీక్షలు నిర్వహించి, సలహాలు సూచనలు ఇవ్వనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఆస్పత్రి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తుల్జాభవాని ఆలయానికి పాదయాత్ర



ఆలయానికి చేరుకున్న దీక్షాధారులు

జహీరాబాద్ టౌన్: దేవీ శరన్న నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులు మహారాష్ట్రలోని తుల్జాపూర్ భవానిమాత ఆలయాన్ని సందర్శిస్తుంటారు. అలాగే, నియోజకవర్గంలోని భవానమ్మపల్లిలో గల తుల్జభవాని మాతను కూడా సందర్శించి, పూజలు నిర్వహిస్తుంటారు. తుల్జాభవాని మాత మందిరాన్ని ఛత్రపతి శివాజీ మహరాజ్ నిర్మించారని చరిత్ర చెబుతుంది. దసరా పండగ పురస్కరించుకుని ఛత్రపతి శివాజీ మహారాజ్ పాదయాత్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం భక్తులు జహీరాబాద్ నుంచి భవానమ్మపల్లి వరకు పాదయాత్ర చేపడుతున్నారు. ఈ మేరకు గురువారం భవాని భక్తులు మహా పాదయాత్ర ప్రారంభించి, కాలినడకన భవానమ్మపల్లికి చేరుకున్నారు. ఉదయం ప్రారంభమైన పాదయాత్ర సాయంత్రం భవానమ్మపల్లికి చేరుకుంది. తుల్జభవాని మాతను దర్శించుకుని భక్తులు అనంతరం పట్టణానికి తిరుగు ప్రయాణమయ్యారు. పాదయాత్రలో కమిటీ సభ్యులు నర్సింలు, నారాయణ, విశ్వనాథ్‌యాదవ్, నరేష్‌పాటిల్, వైద్యనాథ్, అంజి, గోపాల్, శంకర్ సాగర్, సిద్దు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన తప్పనిసరి

డీఎల్‌పీఓ అనిత



గుంతపల్లిలో పర్యటిస్తున్న డీఎల్‌పీఓ అనిత

కొండాపూర్(సంగారెడ్డి): మండల పరిధిలోని గుంతపల్లి గ్రామాన్ని డీఎల్‌పీఓ అనిత గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలో పారిశుద్ధ్యం లోపించడం, విద్యుత్ దీపాలు వెలగకపోవడం, మంచినీటి సమస్య తదితర వాటిపై గ్రామస్తుల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తడంతో గ్రామాన్ని విజిట్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుతం పంచాయతీ కార్యదర్శి సెలవుల్లో ఉండడంతో సమస్యలు ఉన్నాయని, మంచినీటి సమస్యపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈతో ఫోన్‌లో మాట్లాడామని, నీటి సమస్య త్వరగా పరిష్కారం అవుతుందన్నారు. గతంలో విద్యుత్ దీపాలు అమరుస్తున్న సమయంలో కార్మికుడికి గాయాలైన నేపథ్యంలో సమస్య ఏర్పడిందన్నారు. పక్క గ్రామ పంచాయతీలో గల కార్మికుడి ద్వారా విద్యుత్ దీపాలు అమర్చే బాధ్యతను ఎంపీడీఓకు అప్పజెప్పడం జరిగిందన్నారు. గ్రామంలో అక్కడక్కడ శానిటేషన్ సమస్య ఉందని, పంచాయతీ కార్మికులు చెత్తను తొలగించాలని ఆదేశించారు. ప్రతి రోజు పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. సమయానికి విధులకు హాజరు కాని కార్యదర్శులపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆమె వెంట ఎంపీడీఓ శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

సబ్‌స్టేషనల్‌లో ఆయుధ పూజ



పూజలు చేస్తున్న ఏఈ ప్రశాంత్ తదితరులు

మునిపల్లి(అందోల్): మండలంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఏఈ ప్రశాంత్ ఆధ్వర్యంలో గురువారం ఆయుధ పూజా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

పటాన్ చెరు: చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన బీడీఎల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. రంగారెడ్డి జిల్లా, శంకర్‌పల్లి మండలం షేర్‌గూడెంకు చెందిన శంకర్(38) పటాన్‌చెరు మండలం పాశమైలారం పారిశ్రామికవాడలోని సింథోకెం ల్యాబ్స్‌లో బాయిలర్ వద్ద ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో అక్టోబర్ 1న అర్ధరాత్రి విధులు నిర్వహిస్తున్న సమయంలో బాయిలర్ గేట్‌వాల్ నుంచి వేడి నీరు శంకర్‌పై పడి తీవ్రంగా గాయపడ్డ విషయం తెలిసిందే. గురువారం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శంకర్ మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

జహీరాబాద్ టౌన్: పేకాట ఆడుతున్న 9 మందిని అరెస్టు చేసినట్లు టౌన్ ఎస్ఐ కాశీనాథ్ తెలిపారు. వివరాల ప్రకారం.. పట్టణంలోని అల్లీపూర్ సుజుకి షోరూం వెనుక బుధవారం రాత్రి పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం వచ్చిందన్నారు. ఈ మేరకు దాడి చేసి అరెస్టు చేశామన్నారు. వారి నుంచి పేకాట ముక్కలు, రూ.56,900 వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. పేకాట ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జాయినింగ్ రిపోర్టులు సమర్పించాలి

సంగారెడ్డి ఎడ్యుకేషన్: డీఎస్సీ నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులు శుక్రవారం సా.5 గంటల లోపు సంగారెడ్డిలోని విద్యాధికారి కార్యాలయంలో జాయినింగ్ రిపోర్టులు సమర్పించాలని డీఈఓ వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలి

సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి



టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న గిరిధర్‌రెడ్డి

జహీరాబాద్: క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి అన్నారు. గురువారం జహీరాబాద్‌లోని బాగారెడ్డి స్టేడియంలో జెడ్‌పీఎల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ.. పోటీల్లో గెలుపోటములు సహజం అన్నారు. ఓడిన వారు నిరాశ పడకుండా ఆటను మరింత మెరుగుపర్చుకోవాలని సూచించారు. ప్రతి ఏటా జెడ్‌పీఎల్ టోర్నమెంట్‌ను నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకునేందుకు టోర్నమెంట్‌లు ఎంతో దోహదపడుతాయన్నారు. క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటుందని చెప్పారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు రామలింగారెడ్డి, శుక్లవర్ధన్‌రెడ్డి, మొయిజ్, శేఖర్, భీమయ్య, మల్లికార్జున్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, రాములునేత, యూనూస్ పాల్గొన్నారు.

విజేత జట్టుకు కప్ అందజేత



విజేత జట్టుకు చెక్కు, కప్‌ను అందజేస్తున్న చంద్రశేఖర్

జహీరాబాద్: మండలంలోని రంజోల్ గ్రామంలో ఐదు రోజులుగా జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో కార్వెల్ ఆర్కిటెక్చర్ జట్టు టైటిల్‌ను దక్కించుకుంది. గురువారం మాజీ మంత్రి ఎ.చంద్రశేఖర్ విజేత జట్టుకు రూ.50వేలు, కప్, రన్నర్‌గా నిలిచిన దత్తు సీసీ జట్టుకు రూ.30వేల నగదును అందజేశారు. టోర్నమెంట్‌లో 14 జట్లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ.. క్రీడలను ప్రోత్సహించేందుకు తన వంతు పాటుపడతానన్నారు. కార్యక్రమంలో టోర్నీ నిర్వాహకులు ఎండీ. జబీర్, సయ్యద్ సక్లెన్, కాంగ్రెస్ నాయకులు ఎండీ.ఖాజామియా, నరేష్‌గౌడ్, కండెం నర్సింహులు, ఎం.జి.రాములు, ఖలీల్, అర్షద్, అక్బర్, ఇనాయత్, ఖదీర్, ఆయూబ్, మన్సూర్ పాల్గొన్నారు.

మహిళ మృతదేహం లభ్యం

పటాన్‌చెరు టౌన్: గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యమైన ఘటన పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ కుర్షిత్ అలీ కథనం ప్రకారం.. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని మార్కెట్ కమాన్ నుంచి వెంకటేశ్వర కాలనీ వైపు వెళ్లే దుకాణాల వెనుక, గుర్తు తెలియని మహిళ నోట్లో నురుగు వచ్చి పడి ఉంది. దీంతో వెంటనే స్థానికులు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందిందని తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

డైరెక్టర్‌కు సన్మానం



మార్కెట్ కమిటీ డైరెక్టర్‌ను సన్మానిస్తున్న నాయకులు

మునిపల్లి(అందోల్): రాయికోడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ప్రమాణస్వీకారం చేసిన తాటిపల్లి గ్రామానికి చెందిన మహిపాల్‌ను దర్జి మారుతి ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ నాయకులు గురువారం శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో నరేష్, ఇస్మాల్ తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూతోనే కార్మికులకు న్యాయం

పటాన్‌చెరు టౌన్: సీఐటీయూతోనే కార్మికులకు న్యాయం జరుగుతోందని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు అన్నారు. పటాన్‌చెరు మండలం పాశమైలారంలోని కిర్బీ పరిశ్రమలో కొత్తగా 69 మందికి అపాయింట్మెంట్ లెటర్స్ అందజేశారు. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ.. పరిశ్రమలో గతంలో 44 మందిని, ఇప్పుడు 69 మందిని పర్మినెంట్ చేయించామన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

అన్నదానం



భోజనం వడ్డిస్తున్న మాజీ ఎంపీ

జోగిపేట(అందోల్): పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ప్రతిష్ఠించిన అమ్మవారి విగ్రహాలకు గురువారం మాజీ ఎంపీ బీబీపాటిల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపాల నిర్వాహకులు ఆయనను శాలువాతో సత్కరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించారు.



మహిషాసురమర్దినిగా రేణుక ఎల్లమ్మ..



మునిపల్లి: మల్లికార్జునపల్లిలో..



సదాశివపేట పట్టణంలో..



రాయికోడ్: మహంకాళి రూపంలో..



నారాయణఖేడ్‌లో..

దుర్గాదేవిగా అమ్మవారు..

దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 8వ రోజు అమ్మవారి ఆలయాలు, మండపాలు భక్తులతో కిటకిటలాడాయి. గురువారం అమ్మవారు దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, హోమాలు కుంకుమార్చన, నిర్వహించి, అన్నదానం చేశారు. – సాక్షి నెట్‌వర్క్